సంపుటి: 11
సంచిక : 4
జూలై : 2011

224

పేజీలు : 100
వెల : ₹ 25/-


# ఇంటింటిపత్రిక

ముఖచిత్రం : **అనగనగా ఒక ఈగ ఇల్లలుకుతూ....** చిత్రకారుడు : **బాలి**


చిరునామా : 1-9-286/2/P; "యడ్లపాటివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర); హైదరాబాద్ - 500 044.
ఫోన్ : (ఆ): 040 - 2707 1500 :: (ఇ): 040 - 2707 7599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com ; www.rachana.net*



సంపాదకీయం..... 5

ప్రత్యేకరచన : గుజరాతీ సూక్తి
- పాలెపు బుచ్చిరాజు 7


## కథలు


శిశిర స్వప్నం
- పేరూరు బాలసుబ్రహ్మణ్యం 24

అముద్రిత కావ్యం
- మూలా సుబ్రహ్మణ్యం 28

పరకాయం
- కాకాని చక్రపాణి 37

పెద్దకథ :: అప్పికట్లవారి వీధి
- బాలి 55

వీరాభిమానం
- బులుసు రాధాకృష్ణమూర్తి 72

శిల్పి
- శ్రీమతి కొఠారి వాణీచలపతిరావు 85


## శీర్షికలు


పజిలింగ్ పజిల్ - 224
నిర్వహణ : సుధామ 8

సాహితీ వైద్యం - వసుంధర 63


## సీరియల్ రచనలు


కుజుడి కోసం
- డాక్టర్ చిత్తర్వు మధు 12

అనగనగా ఒక ఈగ ఇల్లలుకుతూ.......
- వాసిరెడ్డి నారాయణరావు 44

పిల్లకోతి కిచకిచలు
- వై. శేషతల్పశాయి 75

ఆకాశవాణిలో నా అనుభవాలు
- డి. వెంకట్రామయ్య 92

అమెరి'కాకమ్మ'కబుర్లు
- వంగూరి చిట్టెన్ రాజు 95


## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

**వచ్చే సంచికలో .....**

ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రిగారి శతజయంతి ముగింపు సందర్భంగా ప్రత్యేక రచనలు


The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika.
All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**మార్కెటింగ్**

**పచిపాల మార్కెటింగ్**
3-6-136/6, స్ట్రీట్ నెం. 17
హిమయత్‌నగర్,
హైదరాబాద్-29
ఫోన్ : 040 - 40077558
మొబైల్ : 9848630702

***సంపాదకుడు***

**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**

***అసోసియేట్ ఎడిటర్***

'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***

17, జూన్‌న ఒక దినపత్రికలో ప్రచురింపబడిన వార్త (11వ పేజీలో చూడగలరు) ప్రకారం దేశంలో 15 సంవత్సరాలుగా మరణశిక్ష కోసం ఎదురుచూస్తున్న వారు 350 మందికి పైగానే ఉన్నారట. ఉరితీసే తలారి మాత్రం ఒక్కరూ లేరట! వీరందరి 'సంరక్షణ'కు ఏడాదికి ప్రత్యక్ష, పరోక్ష ఖర్చులు వందల కోట్లలో ఉంటాయన్నదాన్లో సందేహం లేదు. ఈ ఖర్చంతా పన్నుల ద్వారా ప్రజలు (బాధితులతో సహా) సమకూర్చినదే! ప్రజాసౌభాగ్యం కోసం ఉపయోగపడాల్సి సొమ్ము ఈ కిరాతకుల 'సంరక్షణ'కు వెచ్చించబడుతోంది. మరణశిక్ష ధృవీకరింపబడినవారు సమాజ ద్రోహుల క్రిందే లెఖ్ఖ! మరొకరి ప్రాణాల్ని బలిగొన్న వారు జీవించడానికి అనర్హులు. అయినా వారి 'సంరక్షించడం' అన్నది ఎంత వరకు సబబు? ఉరితీసే తలారులు లేరు. నిజమే! ఈ రెంటికీ లింకే 'టు బి హేంగ్ అన్టిల్ డెత్' అన్న తీర్పు కాకుండా కేవలం 'సెంటెన్స్‌డ్ టు డెత్ ఇన్ ఎనీ పాజిబుల్ ఫామ్' అంటే మరణశిక్ష అమలుకు ఎన్నో మార్గాలు తెరుచుకునేవి.

అరబిక్ దేశాల్లో 'చాప్‌మెన్'లు మరణశిక్షలు అమలు చేస్తారు. ఈమధ్యే ఒక హత్యానేరంలో సామూహికంగా రెండంకెలమందికి మరణ శిక్ష విధించారట. ఆ తీర్పు అమలుకు ఎంతో కాలం పట్టదు.

తలారుల ఉద్యోగాలకి బోలెడన్ని రూల్సు ఉన్నాయట. కొన్ని తరాలుగా కొన్ని కుటుంబాలే ఆ ఉద్యోగాలు చేస్తున్నాయట. ఆ రూల్సు ఏమిటో కొన్ని లక్షలమంది నిరుద్యోగులకు తెలియవు. ఎన్నో వృత్తి విద్యలకు కోర్సులున్నా ఈ తలారి వృత్తికి మాత్రం అలాంటివి లేవు. మరి ప్రజల సొమ్ము ఈ హంతకుల 'సంరక్షణ' పాలవుతూ ఉండాల్సిందేనా అన్నది అందరూ ఆలోచించాల్సిన విషయం!

మరణశిక్ష అమలుకు ఎన్నో ప్రత్యామ్నాయ మార్గాలున్నాయి.

– ఎవరైనా ముద్దాయికి శిక్ష పడితే ఆ శిక్ష ఏ జైలులో అమలుకాబడాలో న్యాయస్థానం చెప్పదు. అలాగే మరణశిక్ష పడితే అది ఎలా అమలు పరచాలో ఎక్జిక్యూటివ్ అథారిటీకి వదిలేయాలి.

– జైల్లో వృత్తి విద్యల శిక్షణలో భాగంగా ఈ వృత్తినీ చేర్చి, మరణశిక్ష పడిన వారిలో కొందరిని తలారులుగా తయారు చెయ్యడం.

– మరణశిక్ష అమలును కేవలం ఉరి ద్వారానే కాకుండా అనేక ఇతర పద్ధతుల ద్వారా అమలు పరచడం – మెర్సి కిల్లింగ్ లాంటి ప్రక్రియ.

– ప్రభుత్వం స్వయంగా చెయ్యలేని పనులకు టెండర్లు పిలిచి పనులు అప్పగించడం రివాజు గదా! అలాంటి పద్ధతి అవలంబించడం. ఇందులోనూ కుంభకోణాలు జరగొచ్చు. అది వేరే సంగతి!

– సంపన్న దేశాల నుండి పనులను ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో సంపాదిస్తున్నట్లు ఈ మరణశిక్షల అమలును ఔట్‌సోర్సింగ్‌కి ఇవ్వడం.

– దేశరక్షణ కోసం సైనికులు శత్రువులను చంపడం దేశభక్తి! అలానే సమాజ ద్రోహులైన ఈ నరహంతకులను చంపడం కూడా దేశభక్తి క్రిందే వస్తుంది కాబట్టి ఆ మార్గం ఎంచుకోవడం.

సంబంధిత మేధావులు 'బ్రెయిన్‌స్టార్మ్ సెషన్స్'లోనూ మరెన్నో మార్గాలు స్ఫురించకమానవు.

ఏతావాతా ప్రజా పన్నులు సమాజ ద్రోహుల 'సంరక్షణ'కు కాకుండా ప్రజోపయోగ పనులకు ఉపయోగింపబడాలన్నదే సామాన్యుడి సణుగుడు!

**223**

**ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**

# తలారులు కావలెను!

- వెతుకుతున్న అధికారులు
- అసోంకు వెంటనే అవసరం
- ఉరిశిక్షకు గురైన ఖైదీలు 350 పైగానే..
- 'ఆ ఉద్యోగానికి' ఒకే ఒక్క దరఖాస్తు

న్యూఢిల్లీ, జూన్ 16 : ఓ వ్యక్తి కొందరిని కిరాతకంగా హత్య చేసి, చట్టానికి దొరికిపోయాడు. విచారణ జరిగింది. అతడికి న్యాయమూర్తి మరణదండన విధించారు. ఇది జరిగి పద్నాలుగేళ్ళయింది. అయితే నేం? అతను నిక్షేపంగా ఉన్నాడు. 'ప్రభుత్వ అతిథి'గా కాలక్షేపం చేస్తున్నాడు. అతడికి న్యాయస్థానం విధించిన మరణశిక్షను అమలు చేసే అవకాశం కనుచూపు మేరలో కనపడడం లేదు. ఆరోగ్య సమస్యలు ఎదురు కాకపోతే, జైలులోనే సహజ మరణం పొందవచ్చు కూడా. ఇటువంటి ఖైదీలు సుమారు మూడు వందల మందికి పైగానే దేశంలో ని వివిధ జైళ్లలో ఉన్నారు. వారిలో ఎవరికీ ప్రాణభయం లేదని ధీమా గా చెప్పవచ్చు. కారణం ఒక్కటే. మరణశిక్షను అమలు చేసే తలారి లేడు..! 120 కోట్ల జనాభా ఉన్న మన దేశంలో అన్ని రకాల వృత్తుల వారు కిటకిటలాడుతున్నారు గానీ, తలారీలు మాత్రం లేరు. గతంలో పని చేసినవారు చనిపోవడమో.. పదవీ విరమణ చేయడమో.. అసలు ఆచూకీ దొరక్కుండా పోవడమో జరిగింది. అంతే తప్ప 'పని'కి వచ్చేవారు ఒక్కరూ లేరని జైళ్ళ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఇప్పుడు అసోం రాష్ట్రానికి అర్జంటుగా ఒక తలారి కావలసి వచ్చాడు. అక్కడ ఒక ఖైదీకి మరణదండన విధించాల్సి వచ్చింది. ఆయన విషయంలో పై న్యాయస్థానాల ధ్రువీకరణలు, క్షమాబిక్ష విన్నపాలు మొదలైనవన్నీ అయిపోయాయి. ఇక దండన ఒక్కటే మిగిలి ఉంది. శిక్ష అమ లు చేయాలనుకుంటుండగా ఒక్క తలారి కూడా ప్రస్తుతం అందుబాటులో లేడన్న విషయం బయటపడింది. దాంతో, ఉరిశిక్ష అమలు చేసే తలారి కోసం వెదుకులాట మొదలైంది. మొత్తం మీద ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో ఓ తలారుల కుటుంబం ఆచూకీని పట్టుకున్నారు. ఇందిరాగాంధీ హంతకులలో ఒకరిని ఉరితీసిన కాలుకుమార్ కుటుంబం అది. అతని మేనమామ కూడా తలారీయే. అయితే వారిద్దరూ చనిపోయారు. కాలుకుమార్ కొడుకు మమ్ము సింగ్ ఏకంగా పదకొండు మంది ఖైదీలను ఉరితీశాడు కానీ, అతను కూడా నెల రోజుల క్రితం చనిపోయాడు. ఇప్పుడు మమ్ముసింగ్ పెద్దకొడుకు పవన్‌కుమార్ రంగంలోకి దిగుతున్నాడు. నాలుగు తరాలుగా వస్తున్న కుటుంబ వారసత్వాన్ని అతను నిలబెట్టాలనుకుంటున్నాడట. తలారి ఉద్యోగానికి దరఖాస్తు కూడా చేశాడు. విషయమేమిటంటే.. ఆ ఉద్యోగానికి కూడా బోలెడన్ని రూల్స్ ఉన్నాయి. మరి ఈ విషయం ఎప్పటికీ తేలేనో..?

త్వరలో ప్రారంభం.....

# రామకౌండం

...కవన శర్మ...

# ఉత్తరం రచన



జూన్ నెల 'రచన'లో చుండూరు సీతగారి కథ 'ఐక్యం' చాలా బాగుంది. ఈ కథ చదువుతుంటే కొన్ని పదుల సంవత్సరాల క్రిందటి వాతావరణం అనిపించింది. అప్పుడు మాటలతోగాక చేతలతో ఐక్యం చూపెట్టే వారు.

మానవత్వం లేని మతమెందుకు, జాతి ఎందుకు? కథని చాల బాగా నడిపించారు.

రచయిత్రికి నా అభినందనలు.

'రచన' ఎప్పుడు ఇలాగే మంచి కథలతో, శీర్షికలతో వర్ధిల్లాలని కొరుకుంటూ....

మీ పాఠకురాలు

– *న్యాయపతి వెంకటమణి (nvenmani@gmail.com)*

'రచన' మాస పత్రికని నేను ప్రారంభ సంచిక నుండి, కొంతకాలం విడవకుండా చదివి, ఈమధ్య అప్పుడప్పుడు చదువుతున్నాను. మంచి కథ చదవాలంటే రచనే చదవాలని నా అభిప్రాయం. కానీ, జూన్ సంచిక చదివాక, 'రచన' కూడా మిగతా అన్ని పత్రికల వలెనే, మొదట్లో ఉన్న విలువల్ని అదే స్థాయిలో సస్టెయిన్ చెయ్యలేక మరో మామూలు పత్రికగా మారిపోతోందని అనిపించింది. ఏ ఒక్క కథా గుర్తుపెట్టుకుని మరొకరిచేత చదివించేదిగా లేదు.

'నిష్కామకర్మ' అంత అసంబద్ధమైన కథ మరొకటి చదవలేదు. ప్రపంచంలో సేవ చేస్తే చేయించుకునే స్వార్ధపరులున్నా, అంత మూర్ఖంగా సేవ చేసి దానికి 'నిష్కామకర్మ' అనే పేరు పెట్టేవాళ్లు ఎక్కడా ఉండరు. బహుశా, కథలు రాసేవారెవరూ లేక, ఉన్న వాటిలో ఇవే శ్రేష్ఠంగా ఉన్నాయని భావించి ప్రచురించారా అని అనిపిస్తోంది.

ఒకటి మాత్రం నిజం – ఈ సంచిక బాగా నిరుత్సాహపరిచింది.

– *జి.యస్.ఆర్.డి. ప్రసాద్ (రాజమండ్రి)*

**జ్యోతి** రజతోత్సవ ప్రత్యేక సంచిక (1988)లో ప్రచురింపబడిన – జూలై 1963 నాటి ఉత్తరాయణంలోని – వాన కురిసిన రోడ్డు మీద ఒలికిన నూనెను చూసి 'అమ్మా! ఇంద్రధనస్సు రోడ్డుమీద పడిపోయిందే' అన్న కుర్రవాడి పలుకులు చదివి చాలా ఆనందపడిపోయాను. అప్పుడు ఆ ఉత్తరం రాసింది ఎవరన్న విషయానికి అంత ప్రాముఖ్యతనివ్వలేదు. తిరిగి అదే ఉత్తరాన్ని మే 'రచన', 'జ్యోతి పిల్ల కోతి కిచకిచలు'లో చూసి 'అరే! యిది మన శాయిగారు రాసిందేనని సంబరపడ్డాను. పాత 'రచన'లు మరోసారి చదువుతున్న క్రమంలో సెప్టెంబర్ 2001 సంచికలో 'అరిల్లు ఎనా గోతినో పడిపోనాదో' అన్న ఏ.వి.రెడ్డిశాస్త్రిగారి కథ చదివి – ఆ కథకు ఆధారం జ్యోతి రజతోత్సవ సంచికలోని శాయిగారి ఉత్తరమేనన్న విషయం తెలిగ్గా స్ఫురించి – 'రచన'లో ఆ కథ ప్రచురించిన శాయిగారి విశాల హృదయానికి ఆశ్చర్యపోయాను.

యిప్పుడిదంతా వ్రాయడానికి కారణం – నాలుగు రోజుల క్రితం మే 26న బెంగుళూరు వెళ్ళినప్పుడు సంభవించిన సంఘటన.

జె.పి.నగర్‌లో కొత్తగా తీసుకున్న అపార్ట్‌మెంట్‌లో నా మేనల్లుడి యింట్లో జరిగిన ఓ ఫామిలీ ఫంక్షన్‌కి హాజరయ్యాను. మూడు వైపులా పెద్ద పెద్ద అపార్ట్‌మెంట్స్ – ఆ మధ్యలో అందంగా స్విమ్మింగ్‌పూల్. అదే ఫంక్షన్‌కి చెన్నై నుంచి వచ్చిన నా మరో మేనల్లుడి మూడేళ్ళ కూతురు నిక్కి రెండో అంతస్థులోంచి క్రిందనున్న స్విమ్మింగ్‌పూల్‌ని చూస్తూ – 'బీచ్‌ని ఎవరు కింద పడేశారు?' అంటూ ఆశ్చర్యపోయింది. మూడేళ్ళు నిండని ఆ పసిదాని నోట ఆ మాటలు నాకు చాలా అద్భుతంగా తోచాయి. ఇదే అనుభూతి నా చిన్న మనవడు నందు మూడేళ్ళ వయసులో వాళ్ళ అమ్మా, నాన్నలతో మొదటిసారిగా థియేటర్‌లో సినిమాకి వెళ్ళినపుడు వెండితెర మీద సినిమా చూస్తూ, 'అమ్మో! ఎంత పెద్ద టి.వి.నో' అంటూ ఆశ్చర్యపోయినప్పుడూ కలిగింది.

యిలాంటి ఆణిముత్యాల్లాంటి భావనలు చిన్న పిల్లల నోటి నుండి ఆశువుగా రాలినపుడు ఏరుకోవాల్సిందే తప్ప పెద్ద పెద్ద కవులూ, రచయితలూ ఎంత ఆలోచించినా రాయలేరన్నది నా అభిప్రాయం. నా అనుభూతుల్ని మీతో పంచుకోవడానికికే ఈ ఉత్తరం!

– *కోనే నాగ వెంకట ఆంజనేయులు (విశాఖపట్నం)*

రవీంద్రనాథ్ టాగూర్ ముఖచిత్రంతో వెలువడిన 'రచన' అద్భుతం!

'చిల్లర శ్రీమహాలక్ష్మి' విషయంలో నాదీ మీ అభిప్రాయమే! మార్పు వస్తుందన్న ఆశ దురాశ కాకూడదనే అభిమతం!

'శాంతినికేతన్' గురించి కడియాల రామమోహనరాయ్‌గారు వ్రాసిన వ్యాసం బ్రీఫ్‌గా బాగుంది.

కథలు చదవడానికి టైమ్ దొరికితే అభిప్రాయం వ్రాద్దును. ఎంత బిజీగా ఉన్నా మీ ఎడిటోరియల్ మాత్రం తప్పక చదువుతాను.

– *వై. ఉషాకిరణ్ (కాకినాడ)*

# ప్రత్యేక రచన



## సూక్తి



ఒక 'రోటీ' తినగల ఆకలితో ఉన్న మనిషి
ఒక 'రోటీ' తింటే అది 'ప్రకృతి' అవుతుంది.

ఒక 'రోటీ' తినగల ఆకలితో ఉన్న మనిషి
మూడు 'రోటీలు' తింటే అది 'వికృతి' అవుతుంది

ఒక 'రోటీ' తినగల ఆకలితో ఉన్న మనిషి
సగం 'రోటీ' మాత్రమే తిని మిగిలిన సగం
ఆకలితో ఉన్న మరో మనిషికి దానం చేస్తే
అది 'సంస్కృతి' అవుతుంది.

*(గుజరాత్‌లో ఒక దేవాలయంలోని సూక్తి చదివిన స్ఫూర్తితో... మన రంతిదేవుడి కథ జ్ఞాపకం రావడంలేదూ!!)*

సేకరణ : పాలెపు బుచ్చిరాజు

## కౌముది-రచన కథల పోటీలో బహుమతి (₹ 1500/-) పొందిన కథ

# అముద్రిత కావ్యం

**ఎం**దుకో ఎక్కడికో తెలియకుండానే కాలం పరుగులు తీస్తుంటుంది. నిన్నటిని జిరాక్స్ తీస్తే ఈ రోజు.. సెకన్ల ముల్లుకి కట్టేసిన కాళ్ళతో ఎప్పుడూ అవే ఉరుకులు పరుగులు. అలారం నోరు నొక్కి, గంటో రెండు గంటలో పోయాక 'ఛా ఇవాళ కూడా అనుకున్న టైంకి లేవలేకపోయానే' అని తిట్టుకుంటూ నిద్రలేవడం, 'ఇంక నా వల్ల కాదు మొర్రో' అని మొత్తుకునే టూత్‌పేస్టుని రెండువేల ఒకటోసారి పిండి, బ్రష్షు పట్టుకుని బాత్రూంలో దూరడం, గబగబా నాలుగు చెంబులు దిమ్మరించుకుని బయటపడడం, మడత పెట్టని దుప్పటీ, ఆరెయ్యని తువ్వాలు, తెరవబడని ఈనాడు, చిందరవందరగా పడున్న పుస్తకాలు వీడ్కోలు చెబుతుంటే ఇంటికి తాళాలు వేసి, బండి తాళాలు తీసుకుని బయటపడడం, కార్లు, బస్సులు, అసంకల్పిత ప్రతీకార చర్యల ఆటోలు, సర్ప గమనాల తోటి బైకిస్టులు, సిగ్నెళ్ళు, హారన్లు, దుమ్ము, ధూళి, పొగ అన్నిటినీ చీల్చుకుంటూ, తలనొప్పి కడుపులో వికారంతో ట్రాఫిక్ పద్మవ్యూహం నుంచి ఆఫీసు పద్మవ్యూహం చేరడం.

'పద్మవ్యూహం నుండి పద్మవ్యూహానికి'

ఆఫీసులో బండి పార్కు చేసి టైం చూసాడు రవి.

పది తక్కువ పది. పది గంటలకి మీటింగు.

ఇవాళ అతను, గంగారాం కలిసి యు.ఎస్ వెళుతున్నారు ప్రాజెక్ట్ పనిమీద. దాని గురించే ఇప్పుడు మేనేజర్ నీలేష్‌తో మీటింగ్. వేగంగా నడుచుకుంటూ ఆఫీస్‌లోకి ప్రవేశించాడు. లాబీని దాటగానే లిఫ్టు తలుపులు మూసుకుపోతూ కనిపించాయి. గబగబా పరుగెత్తాడు. లిఫ్టులో ఎవరో కొత్త అమ్మాయి. ఇతని గాభరా చూసి లిఫ్టుని ఆపి ఉంచింది. థాంక్స్ చెప్పడం మాట అటుంచి కనీసం మర్యాద పూర్వకంగా నవ్వడానికి పెదాలు విచ్చుకోలేదు. చిరునవ్వుకీ, కన్నీటికీ కూడా దూరమైపోతూ ఏమిటీ జీవితం? తెలియకుండానే ఎంత యాంత్రికత జీవితంలో అనుకున్నాడు! తన ఫ్లోర్ రావడంతో లిఫ్టులోంచి బయటికి నడిచాడు. మెయిల్ రూంని చూడగానే మూడు రోజుల క్రితం అప్లయ్ చేసిన చెక్కు బుక్కు గుర్తొచ్చింది. క్రెడిట్ కార్డు కోసం చెక్ వెయ్యాలి. అందుకని అప్లయ్ చేసాడు. ఇవాళ వెయ్యకపోతే మళ్ళీ వెనక్కి ఎప్పుడొస్తాడో తెలీదు. ఈలోపు వాడు లేట్ పేమెంట్ ఫీజులు, వడ్డీలు అన్నీ వేసి తను ఇండియా తిరిగొచ్చేసరికి తన ఇల్లు జప్తు చేసెయ్యడానికి రంగం సిద్ధం చేసేస్తాడు. మెయిల్ బాక్స్ తెరిచి చూడగానే బూజు పట్టిన గవర్నమెంటు ఆఫీసులో ఫైల్స్‌లా క్రెడిట్ కార్డు స్టేట్‌మెంట్లు, ఎయిర్ టెల్ బిల్లులు పేరుకు పోయి ఉన్నాయి.

ఎప్పుడైనా ఇటువైపు వస్తే కదా అనుకుంటూ చెక్కు బుక్ కోసం వెతుకుతుంటే అన్ని కవర్ల మధ్యలో ఒక నీలిరంగు ఉత్తరం అతణ్ణి ఆశ్చర్యపరిచింది. ఈ కాలంలో కూడా ఉత్తరాలు రాసే వాళ్ళున్నారా అని తీసి చూసాడు. కవర్ మీద ముత్యాల్లాంటి అక్షరాలు. గబగబా వెనక్కి తిప్పి చూసాడు – 'కావ్య, రాజమండ్రి' అని ఉంది. సందేహం లేదు ఇది ఆమె రాసిందే! '*సముద్ర గర్భంలో ఎన్ని అముద్రిత కావ్యాలో!*' అన్న వాక్యాలు మదిలో మెదిలాయి. ఇంతకీ ఇన్నేళ్ళ తర్వాత తన అడ్రసు ఎలా తెలిసింది? ఉత్తరంలో ఏం రాసింది? – ఇలా వేల కొద్దీ ప్రశ్నలు అతణ్ణి చుట్టుముట్టాయి.

'ఇలా ప్రశ్నలతో సతమతమవడమెందుకు? చదివితే తెలుస్తుంది కదా!' అని కవరు చింపుదామనుకుంటుంటే మొబైల్ మ్రోగింది.

"జాయినింగ్ ద మీటింగ్?" – నీలేష్ గొంతులో అసహనం.

టైం చూస్తే పది దాటి మూడు నిమిషాలైంది. క్యూబ్‌కి వెళ్ళి ఉత్తరం డెస్క్ మీద పెట్టి, మీటింగ్ రూం వైపు నడిచాడు.

వెళ్ళేటప్పటికి, "మీరు యుఎస్ వెళ్ళగానే ఇలా చెయ్యాలి. అలా చెయ్యాలి.. ఆల్బర్టుని ఇంప్రెస్ చెయ్యాలి, జింని ఇంప్రెస్ చెయ్యాలి, జార్జి బుష్‌ని ఇంప్రెస్ చెయ్యాలి" అని చెప్పుకుంటూ పోతున్నాడు నీలేష్.

గంగారాం మాత్రం సీరియస్‌గా వింటున్నాడు కానీ మొహంలో ఏదో అలసట కనిపిస్తోంది. కాసేపటికి నీలేష్ టాపిక్ మార్చి యు.ఎస్‌లో ఏ ఏ ఖర్చులు కంపెనీ భరిస్తుందో ఆ గైడ్ లైన్స్ చెప్పడం మొదలు పెట్టాడు.

అకస్మాత్తుగా గంగారాం భళ్ళున వాంతి చేసుకుని కుర్చీలోంచి కూలబడిపోయాడు. ఒక్క క్షణం ఏం జరిగిందో అర్థం కాలేదు. నీలేష్ కుర్చీలోంచి లేచి గంగారాం వైపు పరిగెత్తుకొచ్చాడు. పిలుస్తుంటే పలకడం లేదు. నీలేష్ వెంటనే ఏక్షన్ లైన్‌కి ఫోన్ చేసి, అర్జంటుగా రూంకి ఇద్దరు అబ్బాయిల్ని పంపించమని, ఈలోపు అంబులెన్స్ నంబర్లకి ఫోన్లు చేసి అంబులెన్స్ రావడానికి టైం పడుతుందని చెప్పడంతో తన కార్లోనే తీసుకువెళదామని నిర్ణయించుకుని సాయం పట్టమన్నాడు.

పదిన్నర అయినా ట్రాఫిక్ తగ్గలేదు. అంత ట్రాఫిక్‌లోనూ ఎంతో చాకచక్యంగా డ్రైవ్ చేస్తున్నాడు నీలేష్. మధ్యలో ట్రావెల్ డెస్కుకి ఫోన్ చేసి గంగారాం టికెట్ కేన్సిల్ చెయ్యమని, ఎంప్లాయి సర్వీస్, సీనియర్ మేనేజర్‌కి ఫోన్లు చేసి విషయం చెప్పి, మణిపాల్ హాస్పిటల్‌కి ఫోన్ చేసి బయట స్ట్రెచర్తో సిద్ధంగా ఉండమని చెపుతున్నాడు. యుద్ధరంగంలో సైనికుడి ఏకాగ్రత నీలేష్‌లో చూస్తున్నాడు. ఎంతసేపూ యు.ఎస్ టీం వాళ్ళు ఇలా చెయ్యమన్నారు, అలా చెయ్యమన్నారు అని చెప్పే నీలేషేనా ఇతడు? ఒక మనిషిలో ఎందరు మనుషులో!

మారత హళ్ళి సిగ్నెల్ దగ్గర ట్రాఫిక్ జాం అయ్యింది. ఏమీ చెయ్యలేని నిస్సహాయతలో కసిగా స్టీరింగుని కొడుతున్నాడు నీలేష్. మౌనంగా కూర్చుని గంగారాం గురించే ఆలోచిస్తున్నాడు రవి. గంగారాం మత్స్యకారుల కుటుంబంలోంచి వచ్చాడు. "పేదరికమంటే నా కసహ్యం. డబ్బు.. నాకు డబ్బు కావాలి. డబ్బు గురించే నేను పని చేస్తున్నాను" అనేవాడు. ఎలాంటి పని ఇచ్చినా పగలు రాత్రీ కష్టపడి చేస్తాడు. ఐతే సాలరీ హైక్ విషయంలో మాత్రం రాజీ పడడు. అతను నమ్మిందే నిజం. చాలా మొండివాడు. ఒకసారి అంతా కలిసి గోవా వెళదామనుకున్నారు. "నేను రాను" నిక్కచ్చిగా చెప్పాడు. ఏమంటే – "ప్రకృతిలోని దాహం తీర్చలేని తనానికీ, కర్కశత్వానికీ ప్రతీకలా కనిపిస్తుంది సముద్రం. మీరెళ్ళండి" అన్నాడు. తర్వాత తెలిసింది తుపాను సముద్రం చిన్నప్పుడే వాళ్ళ నాన్నని పొట్టనపెట్టుకుందని. ఎన్ని తుఫానులు అతని మనసులో వెలిసాయో అనుకున్నాడు. ఇప్పుడు స్పృహ లేకుండా పడి ఉన్నాడు. జీవితం ఎంత చిత్రమైనది అనుకున్నాడు రవి.

మణిపాల్ హాస్పిటల్ బయట స్ట్రెచర్‌తో రెడీగా ఉన్నారు. కారు ఆపి స్ట్రెచర్ మీదకి ఎక్కించగానే నీలేష్, "నేను కారు పార్కు చేసి వస్తాను. నువ్వెళ్ళి అడ్మిట్ చేస్తూ ఉండు" అన్నాడు. సరే అని లోపలికి వెళ్ళి, నింపాల్సిన ఫారాలు నింపేసి, కేష్ కౌంటర్లో డబ్బులు కట్టేసి, రూమ్ తీసుకున్నాడు రవి. పదకొండవ అంతస్తులో రూం ఇచ్చారు. రూంలోకి వెళ్ళగానే సెలైన్ బాటిల్స్ ఎక్కించడం మొదలు పెట్టారు. ఇద్దరు డాక్టర్లు వచ్చి 'ఈ టెస్టులు చేయించండి. రిజల్ట్స్ వచ్చాక ట్రీట్మెంట్ మొదలుపెడదాం' అని చెప్పారు. ఈలోపు నీలేష్ ఆఫీసు అడ్మిన్‌కి ఫోన్ చేసి గంగారాం మచిలీపట్నం ఫోన్ నంబరు అడుగుతున్నాడు. అడ్మిన్ 'చూసి మళ్ళీ ఫోన్ చేస్తా' అని పెట్టేసింది. కాసేపటికి ఫోన్ చేసి గంగారాం వివరాలేవీ సైట్లో అప్లోడ్ చెయ్యలేదు అని చెప్పింది. 'ఛా ఇప్పుడెలా?' అనుకుంటుంటే నీలేష్ వెళ్ళి గంగారాం జేబులోని మొబైల్ తీసుకొచ్చాడు. తీసి హోం అన్న నంబరుకి డయల్ చేసి, అతనికి తెలుగు రాకపోవడంతో రవిని మాట్లాడమన్నాడు.

'ఏం చెప్పాలి?' అని అడిగితే, 'వివరాలేవీ చెప్పకు, కొంచెం వంట్లో బావులేదు, హాస్పిటల్లో చేర్చాం, వీలుంటే రమ్మను' అన్నాడు. వాళ్ళ చెల్లెలు ఫోన్ ఎత్తింది. పెద్ద కంగారు పడాల్సిందేమీ లేదని చెపుతున్నా, హాస్పిటల్లో చేర్పించాం అనగానే ఏడ్వయ్యటం మొదలు పెట్టింది. రవికి ఏం చెయ్యాలో తెలీలేదు. ఏవో రెండు ఓదార్పు మాటలు చెప్పి ఫోన్ పెట్టేసాడు. గంగారాం ఇంకా స్పృహలేని స్థితిలోనే ఉన్నాడు. టైం ఒంటిగంట అయ్యింది. పొద్దున బ్రేక్ ఫాస్ట్ కూడా తినలేదేమో కడుపు కాలిపోతోంది. అది గమనించి నీలేష్, 'నువ్వెళ్ళి భోజనం చేసిరా నేనిక్కడే ఉంటా. నువ్వు వచ్చాక నేను వెళతా'నన్నాడు. సరే అని వెళ్ళొచ్చాడు రవి. "టీం ఎవరికీ చెప్పొద్దు. వాళ్ళు వచ్చినా కంగారు పడ్డం తప్ప పెద్దగా చేయగలిగిందేమీ లేదు. మనిద్దరం చాలు. నీకేమైనా పనుందా?" అంటే అమెరికా ప్రయాణం, డెస్కు మీదే వదిలేసిన కావ్య ఉత్తరం ఇవన్నీ మనసులో మెదులుతున్నా, "లేదు" అని మాత్రం చెప్పగలిగాడు రవి. అతణ్ణి ఆ పరిస్థితుల్లో వదిలేసి వెళ్ళడం అన్యాయమనిపించింది రవికి.

భోంచేసి వచ్చి రవి పేపర్ చదువుకుంటున్నాడు. మధ్య మధ్యలో నర్సులు వచ్చి చూసి, రక్తం అవీ తీసుకుని ఏం కావల్సినా ఒక స్విచ్ చూపించి నొక్కమన్నారు. వాళ్ళు వెళ్ళిన కాసేపటికే గంగారాం పక్షవాతం వచ్చిన వాడిలా కాళ్ళు చేతులు కొట్టేసుకు

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

మాలా సుబ్రహ్మణ్యం

# జ్యోతి పిల్లకోతి కిచకిచలు

అప్పటిదాకా సినిమాల్లోని నటీనటుల చిత్రాలు పత్రికలు ముఖచిత్రాలుగా వచ్చేవి.

తద్భిన్నంగా రెండు సంచిల మీద ప్రత్యేకంగా తీసిన చిత్రాలతో పాటుగా ఫొటోఫీచర్ కథ కూడా లోపలి పేజీల్లో వేశారు. ఇలాంటి ప్రయత్నం ఆ తర్వాత మరెవరూ చేసిన దాఖలాలు లేవు. ప్రస్తుత కాలంలో ఎవరన్నా చేద్దామను కున్నా అందుకు ఈనాటి నటీనటులు ముందురారన్నది సత్యం!

సినిమా నటులు హరనాథ్, వాసంతిలతో భూషణ్ తయారించిన 'మగవారి మాటలకు మరో అర్థముందిలే' (మెమ్మెమే – 1963); సుజాత, శోభన్‌బాబులు పోజులిచ్చిన 'మండుటెండలో మంచి కల' (జ్యోన్ – 1963) ఫొటో ఫీచర్స్ (కవర్ పేజీతో సహా) ఎంతగానో ఆకట్టుకున్నాయి.

రెండో చిత్రకథ చివరకు 'ఒకటే బొందం కోసము / పోటీయే సంతోషము' అని ముగుస్తుంది. ఈ నిశ్చలన చిత్రానికి మాటలు, పాటలు రాసిన దాశరథి ఇదే పంథాలో 'ఒకటే హృదయం కోసమూ....' అనే పల్లవితో 'చదువుకున్న అమ్మాయిలు' చిత్రంలో ఎఎన్నార్‌కి పాట రాశారు.

ఈ ఫొటో ఫీచర్స్ సృష్టికర్త భూషణ్. ఇవి చూసే ఆయనకి బోల్డంత మంది ఫాన్‌లు ఏర్పడ్డారు(ట).

టైటిల్ కార్డుల్లో డైరెక్షన్ వివికె రంగారావు, ఎడిటింగ్ ముళ్ళపూడి వెంకటరమణ అని వేస్తూ చివర్న 'నాకు చూపించకుండా ఫొటోలు బెజవాడ పంపేశారా' అని 'నృత్యం' చేసినది రావి కొండలరావు అనీ వేసేరు. ఇది ఇప్పటికీ సర్దాగానే ఉంటుంది, గుర్తొచ్చినప్పుడల్లా!

'మామూలు సిన్మాలు తీయడానికి డబ్బుల్లేక ఇలా నిశ్చలన చిత్రాలు తీసి సరదా తీర్చుకుంటున్నారు వీళ్ళని' అనుకునే వాళ్ళం, ఇష్టంగా, ఆ రోజుల్లో – మాంఛి ఎంజాయ్‌మెంట్ యిచ్చేవి ఈ నిశ్చలన చిత్రాలు!

(మరికొనన్ని కిచకిచలు వచ్చేసంచికలో)

## తొలిమాట

కవరు పేజీమీద మీలాంటి అందమైన ముఖాలే రెండు "జ్యోతి" కేసి చూస్తున్నాయి. భూషణ్ ఫొటోగ్రాఫ్ చేసిన ఈ రెండిటిలోను ఒకటి హరనాథ్‌ది, మరొకటి వాసంతిది.

వారిద్దరూ అక్కడా, ఇక్కడా కాక, 17వ పేజీనుంచి వరసగా ఆరుపేజీలలో కూడా కనిపిస్తారు. ఆ పేజీలు ఒక అందమైన చిన్న కథను, ప్రతివారి మనస్సులో దాగివుండే పెద్ద కథను చెబుతాయి. ఈ నెల "జ్యోతి" కి ఆ ఫొటోశీర్షిక ప్రత్యేకాకర్షణ అని మీరుకూడా మాతో ఏకీభవిస్తారా?



## చందాదారులు కండి!
## కొంత సొమ్ము ఆదా చెయ్యండి!

**స్వదేశీ చందా వివరాలు :**

12 సంచికలకు :: ₹ 270 మాత్రమే!
(₹ 30 ఆదా!)

24 సంచికలకు :: ₹ 510 మాత్రమే!
(₹ 90 ఆదా!)

36 సంచికలకు :: ₹ 765 మాత్రమే!
(₹ 135 ఆదా!)

48 సంచికలకు :: ₹ 1020 మాత్రమే!
(₹ 180 ఆదా!)

60 సంచికలకు :: ₹ 1275 మాత్రమే!
(₹ 225 ఆదా!)

100 సంచికలకు :: ₹ 2100 మాత్రమే!
(₹ 400 ఆదా!)

జీవిత చందా : ₹ 6000 మాత్రమే!

**విదేశీ చందా వివరాలు :**

**సర్ఫేస్ మెయిల్ ద్వారా**

12 సంచికలకు - US $ 66 (US $ 18 ఆదా!)
60 సంచికలకు - US $ 330 (US $ 90 ఆదా!)
జీవిత చందా - US $ 400

**ఎయిర్ మెయిల్ ద్వారా**

12 సంచికలకు - US $ 105 (US $ 18 ఆదా!)
60 సంచికలకు - US $ 368 (US $ 90 ఆదా!)
జీవిత చందా - US $ 450

గమనిక : విదేశీ చందాదారులు తమ చందాను రూపాయలలో కూడా చెల్లించవచ్చును.

## చందా కూపను

**(కొత్త / బహుమతి / పొడిగింపు చందా)**

పేరు :......................................................................................

పత్రిక పంపవలసిన
పూర్తి చిరునామా :
..........................................................................
......................................................................................................
......................................................................................................
......................................................................................................

ఫోన్ నెం. : పిన్ ☐☐☐☐☐☐

Sub. Code No. ☐☐☐☐

Amount ₹ ..................................................................

D.D/Cheque/M.O. No : ........................ Date.................

To be drawn in favour of "**M/s. RACHANA**" payable at **HYDERABAD.** For outstation cheques please add ₹ **50/-** (for amounts upto ₹ 1000/-) and ₹ **.65/-** (for amounts above ₹ 1000/-) towards Bank collection charges.

Receipt No. :

Date : Siganture

224

1-9-286/2/P,
రాంనగర్ గుండు దగ్గర; విద్యానగర్,
హైదరాబాద్ - 500 044
ఫోన్ : 040 - 27071500

Your e-mail ID : ................................................................

Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phones : 2707 1500 (0) 2707 7599 (R)
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044.
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020.